UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee
9440016343

P. Babu Reddy
9490300650

ప్రచురణార్థం

తేది: 27.06.2020

# వేలాది పోస్టులు రద్దు అవుతాయి

**- యుటియఫ్**

ప్రాథమిక పాఠశాలల్లో 1:30 వంతున 60మంది వరకు ఇద్దరు టీచర్లను మాత్రమే కేటాయించారు. 1 నుండి 6 తరగతుల వరకు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తూ ఇంకోవైపు టీచర్లను తగ్గించడం ఏమిటి?

ఇంగ్లీషుతో పాటు తప్పనిసరిగా మాతృభాష నేర్పుతామని ప్రభుత్వం ప్రకటించింది. అంటే 1వ తరగతి నుండి ఆంగ్లం, తెలుగు రెండు భాషలు నేర్పించాలి. ఒకేసారి రెండు భాషలు నేర్పడం కోసం టీచర్ల సంఖ్య పెంచాల్సింది పోయి తగ్గించడం సరైంది కాదు. ప్రాథమిక పాఠశాలలు 1:20గా ఉపాధ్యాయులను నియమించాలని యుటియఫ్ డిమాండ్ చేస్తోంది.

అలాగే గ్రామానికి ఒక పెద్ద పాఠశాల ఉండాలని అందులో 5గురు టీచర్లు ఉండాలని గతంలో 80మంది రోల్ ఉన్న పాఠశాలల్ని మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా ప్రకటించి 5మంది టీచర్స్‌ని ఇచ్చారు. ప్రస్తుత ప్రతిపాదనల్లో 120మంది విద్యార్థులుంటేనే 5గురు టీచర్సును కేటాయిస్తారు. అంటే ఇప్పుడు 5గురు ఉన్న పాఠశాలల నుండి కూడా పోస్టులు తగ్గించేలా వున్నాయి.

80 రోల్ దాటితే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టు ఉండేది ఇప్పుడు 150 రోల్ దాటితేనే ప్రధానోపాధ్యాయ పోస్టు అంటున్నారు. అంటే ఇప్పుడు 150కంటే రోల్ తక్కువగా వున్న పాఠశాలల్లో హెచ్ఎం పోస్టులను తొలగిస్తారా?

ఉన్నత పాఠశాలల్లో మొత్తం విద్యార్థులు ఒకే మీడియంగా లెక్కించి పోస్టులు కేటాయిస్తున్నట్లు ప్రతిపాదనలు వున్నాయి.

సక్సెస్ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం మరియు కొన్ని ప్రాంతాల్లో మైనార్టీ మీడియంలలో విద్యార్థులు ఉన్నారు. గతంలో ఇంగ్లీషుతో పాటు మైనార్టీ మీడియంలకు కూడా ప్రత్యేకంగా టీచర్లను కేటాయించారు. ప్రస్తుత ప్రతిపాదనల్లో అవి కూడా తొలగించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గత సంవత్సరం 1,40,000పైగా ఎన్‌రోల్‌మెంట్ పెరిగింది. మరోవైపు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అమ్మఒడి, నాడు-నేడు, విద్యాదీవెన, విద్యాకిట్‌లు లాంటి ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టారు. కాని రేషనలైజేషన్ పేరుతో పోస్టులు తొలగిస్తే పాఠశాలల అభివృద్ధి ఎలా జరుగుతుంది?

ఒక్క పాఠశాల కూడా మూత పడదు అంటూ ఉన్న పోస్టులు రద్దు చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా నష్టపోతాయి. పరోక్షంగా మూతపడతాయి. అందువల్ల ....

| | |
|---|---|
| ప్రాథమిక పాఠశాలలు | 1:20 |
| ప్రాథమికోన్నత పాఠశాలల్లో | 1:25 |
| ఉన్నత పాఠశాలల్లో | 1:30 |

వంతున ఉపాధ్యాయ పోస్టులు సర్దుబాటు చేయాలని యుటియఫ్ విజ్ఞప్తి చేస్తోంది.

80 రోల్ దాటిన ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతులకు 5గురు టీచర్లు ఉండాలని, ప్రధానోపాధ్యాయుని పోస్టు తప్పనిసరిగా ఉండేలా కేటాయించాలని కోరుతోంది.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి